# గుబాళిస్తున్న గులాబీ ప్రచారం

◆ ప్రజలందరూ అండగా ఉంటామని హామీ

◆ మళ్లీ కారు సర్కారుకే ఓటేస్తాం



ధరూర్‌లో వృద్ధురాలితో కారుకు ఓటేయమని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

ధరూరు, నవంబర్ 19 : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గులాబీ శ్రేణుల ప్రచారాలు ముమ్మరంగా సాగుతుండడంతో వీధులన్నీ బీఆర్ఎస్ జెండాలతో కళకళలాడుతున్నాయి. ప్రతిగ్రామంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, గ్రామస్థులను, మహిళలను, యువతను కలుస్తూ కార్‌కు ఓటేసి మన నీళ్లు మన చేళ్లలో పారించుకుందాం, మన రైతుబంధు మనమే తీసుకుందాం, రైతు కూలీలు, రైతు కుంటుంబాలు అందరం రైతుభీమా అందుకుందాం, పల్లెను ప్రగతిలో వుంచుకందామని తెలుపుతు ఓటు అభర్థిస్తున్నారు. మండల కేంద్రంలో బీఅర్ఎస్ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి పథకాలను వివరిస్తూ ప్రజారంజకమైన కొత్త మ్యానిఫెస్టోను తెలుపుతూ కార్ గుర్తుకు ఓటేసి సీఎం కేసీఆర్‌ను, ఎమ్మెల్యే కృష్ణన్నకు భారీ మెజార్టీతో గెలిపించుకుందామని ఓటర్లను కోరుతున్నారు.మరోసారి కార్ గుర్తుకు ఓటేసి గెలిపించి బీఆర్ఎస్ పార్టీని ప్రజలే ముందుండి గెలిపించాలని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు రామన్న, తిరుమల్‌బాస్, వెంకటేశ్‌నాయుడు, అబ్రహాం, శ్రీనువాసులు, సంజీవ్, వీరేశ్, చిరు పాల్గొన్నారు.

**కాంగ్రెస్‌కు ఓటెయొద్దు..**

గద్వాల అర్బన్,నవంబర్ 19 : కర్ణాటక రాష్ట్రంలోని ప్రజలు ఎన్నో ఆశలతో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువస్తే, పాలనను గాలికి వదిలేసి ప్రజలను, రైతులను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్న ఘటనలు చోటు చేసుకున్నాయని జిల్లా సమన్వయకర్తలు చిట్టెం పురుషోత్తంరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని వారి కార్యాలయంలో మాట్లాడుతూ.. ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో బీఅర్ఎస్ చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడ లేవన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అత్యధిక మెజార్టీతో అధికారం చేపట్టబొతుందన్నారు. అయితే గత కొన్ని రోజులుగా కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ప్రభుత్వంపై సీఎం కేసీఅర్‌పై నిరాధారమైన వ్యాఖ్యలు చేస్తూ సాధ్యం కాని హామీలు ఇస్తూ.. తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేసే విధంగా వ్యవహరిస్తున్నారు. పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న అక్కడి ప్రజలకు, రైతులకు ఎలాంటి సంక్షేమం, అభివృద్ధి చేయని హస్తం పార్టీ హామీలను నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతున్నట్లు విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రైతులపై చిన్న చూపు చూస్తున్నారు. రైతులకు 3 గంటల కరెంట్ చాలని, రైతుబంధు అవసరం లేదని అభివృద్ధి అసలే అవసరం లేదని విమర్శిస్తున్నారు. అలాంటి కాంగ్రెస్ నాయకులు రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ప్రజలు, రైతుల పరిస్థితి దయనీయంగా మారే అవకాశం ఉందన్నారు. తెలంగాణ ప్రజలు తెలివైన వారు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అలాంటి ప్రభుత్వాన్ని రాష్ట్రంలో కోల్పోరాదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువనాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, సుందర్‌రాజ్, జరార్ధన్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న జిల్లా సమన్వయకర్తలు చిట్టెం పురుషోత్తం రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి

**గులాబీ అభ్యర్థిని గెలిపించాలి**

కేటీదొడ్డి, నవంబర్ 19 : ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని మరోసారి భారీ మెజారిటీతో గెలుపించుకుని అభివృద్ధిని మరింత చేసుకుందామని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉరుకుందు పేర్కొన్నారు. మండల కేంద్రంలో నాయకులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో నాయకులు హనుమంతు, కొండన్న, వీరేశ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు

కేటీదొడ్డి, నవంబర్ 19 : బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమమే మళ్లీ కావాలని మండలంలోని సుల్తాన్‌పురం గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు పటేల్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ గులాబీ పార్టీలో భారీగా చేరికలు వస్తున్నాయని ప్రజల దీవెనలు ఉంటే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి మళ్లీ భారీ మెజారిటీతో గెలుస్తాడన్నారు. పార్టీలో చేరిన వారందరికి అండగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్ గౌడ్, విశ్వనాథ్‌రెడ్డి, ఖాసీం, వీరేశ్ పాల్గొన్నారు.



కేటీదొడ్డిలో బీఆర్ఎస్‌లో చేరిన వారితో పటేల్ ప్రభాకర్‌రెడ్డి

## జూరాలకు స్వల్ప వరద

• ఇన్‌ఫ్లో 2,500, అవుట్‌ఫ్లో 2,384 క్యూసెక్కులు

ధరూరు, నవంబర్ 19 : జూరాల ప్రాజెక్ట్‌కు ఎగువ నుంచి యధావిధిగా స్వల్పవరద కొనసాగుతున్నది. పైనుంచి 2,500 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వరద ప్రవాహం వస్తుండగా, నెట్టెంపాడు లిఫ్ట్‌కు 750 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 820 క్యూసెక్కులు, కుడి కాల్వకు 724 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 8.184 టీఎంసీలకు ప్రస్తుతం 4.477 టీఎంసీల నీటిమట్టం ప్రాజెక్ట్‌లో నిల్వ వున్నది.

## 21లోపు ఓటర్ స్లిప్పులు అందజేయాలి

గద్వాల రూరల్, నవంబర్ 19 : ఈనెల 30న పోలింగ్ నేపథ్యంలో అందరికి ఓటరు స్లిప్పులు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఎన్నికల ఓటరు స్లిప్పులు ఇంటింటికీ తిరిగి పంపినీ చేస్తున్నామని తాసీల్దార్ నరేందర్ తెలిపారు. ఆదివారం కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని మదనలపల్లి, గోనుపాడు, గద్వాల మున్సిపాలిటీ పరిధిలో అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బీఎల్‌వోలు ఓటరు స్లిప్పులు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈనెల 21 తేదీలోపు స్లిప్పులు పంపిణీ చేయాలని ఆదేశించారు. ఓటు హక్కు కలిగిన ప్రతిఒక్కరూ తమఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా సహస్రార్జున జయంతి

గట్టు, నవంబర్ 19 : స్థానిక అంబాభవాని ఆలయంలో ఎస్ఎస్‌కే సమాజ్ ఆధ్వర్యంలో సహస్రార్జున జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు సహస్రార్జున చరిత్రను వివరించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో ఎస్ఎస్‌కే సమాజ్ అధ్యక్షుడు కేపీ అంబూసా, ఎస్‌పీ ఈరన్న, లక్ష్మణ్, చంద్రమోహన్, లక్ష్మినారాయణ, తిమ్మప్ప, సురేశ్, పాల్గొన్నారు.

**వడ్డేపల్లిలో..**

వడ్డేపల్లి, నవంబర్ 19 : మున్సిపాలిటీ కేంద్రమైన శాంతినగర్‌లో ఆదివారం సోమవంశ సహస్రార్జున జయంతి వేడుకలను ఎస్ఎస్‌కే సమజ్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవంశ సహస్రార్జున చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. అనంతరం సభ్యులందరు తీర్థప్రసాదాలు తీసుకున్న అనంతరం సహపంక్తి భోజనాలు నిర్వహించి వారి ఐక్యతను చాటుకున్నారు.



సహస్రార్జున జయంతిలో ఎస్ఎస్‌కే సమాజ్ సభ్యులు

## నేడు ఎమ్మెల్యే బండ్ల ప్రచారం

గట్టు, నవంబర్ 19 : ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి మండలంలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా తుమ్మలపల్లి, మచ్చోనిపల్లి, మిట్టదొడ్డి, అంతంపల్లి, లింగాపురం, బోయలగూడెం, ఇందువాసి, చమన్‌ఖాన్‌దొడ్డి, మల్లంపల్లి, కొత్తపల్లి, చిన్నోనిపల్లి, చాగదోణ గ్రామాల్లో పర్యటించనున్నారు. ప్రచార కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరుకావాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు.

## యువకుడిపై దాడి.. కేసు నమోదు

ఎర్రవల్లి చౌరస్తా, నవంబర్ 19 : యువకుడిపై దాడి చేసిన ఘటన మండలంలో చోటు చేసుకున్నది. ఎస్సై అశోక్‌బాబు కథనం మేరకు పెద్దదిన్నె గ్రామానికి చెందిన బోయ రంగస్వామి ఇంటిపక్కల బోయ వెంకటేశ్ ఇద్దరి మధ్య కొన్ని రోజుల నుంచి కొలాయి నీళ్ల విషయమై చిన్న చిన్న గొడవలు జరుగుతుండేవి. ఈ క్రమంలో ఆదివారం రోజు బోయ వెంకటేశ్ తన బంధువులు పరమేశ్, లొడ్డవెంకన్నలతో కలిసి రంగస్వామి అతని తల్లి గోవిందమ్మ పై దాడి చేయడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న తండ్రి మునెన్న ఇద్దరిని చికిత్స నిమిత్తం గద్వాల దవాఖానకు తరలించాడు. అనంతరం కొడుకుపై డాడి చేసిన వారిపై కేసు నమోదుచేసి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ

వడ్డేపల్లి, నవంబర్ 19 : మండలంలోని జూలేకల్ గ్రామంలో జమ్ములమ్మ, పరశురాముడుల విగ్రహ ప్రతిష్ఠ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చుట్టుప్రక్కల గ్రామాల భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ముందుగా అమ్మవారి కోసం ఏర్పాటు చేసిన అలంకరణ మకర తోరణం పాదుకలు, కిరీ టం, అమ్మవారి నగలను ఊరేగింపుగా ఆలయ ం వరకు టపాసులు కాల్చుతూ, బాజా భజంత్రీలతో వెళ్లారు. ఈ సందర్భంగా భక్తులకు భోజనాలను గ్రామస్థులు ఏర్పాటు చేశారు.

## భారీగా మద్యం స్వాధీనం

గద్వాల అర్బన్, నవంబర్ 19 : అనుమతి లేకుండా మద్యం రవాణా చేస్తున్న లిక్కర్‌ను గుర్తించి కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఎస్‌హెచ్‌వో గోపాల్ తెలిపారు. శుక్రవారం రాత్రి ధరూరు మండలం, ఎస్‌హెచ్‌వో గద్వాల పరిధిలో రూట్‌వాచ్ నిర్వహిస్తుండగా పలుచోట్ల మద్యం పట్టుబడినట్లు తెలిపారు. ధరూరు పరిధిలో 17.28 లీటర్ల మద్యం తరలిస్తున్న వ్యక్తి ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. అలాగే గట్టు మండలంలోని రూట్‌వాచ్ నిర్వహిస్తుండగా ఇద్దరినుంచి 77.760 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఒకరి దగ్గర నిల్వ వుంచిన మద్యాన్ని స్వాధీనం చేసుకుని, ఇద్దరు వ్యక్తులపై, రెండు ద్విచక్ర వాహనాలపై కేసు నమోదు చేశారన్నారు. నిందితులు సంగటి భాస్కర్, సంగటి సుదర్శన్ గట్టు మండలంలోని చాగదోన గ్రామం, వెంకటన్న ధరూరు మండలంలోని గుడ్డెందొడ్డి గ్రామాలకు చెందిన వారని తెలిపారు. రూట్‌వాచ్‌లలో ఎస్సైలు క్రిష్ణ, రాజేందర్, గోవర్ధన్, కానిస్టేబుల్స్ మహేశ్, రాజు, పాల్గొన్నారు.



పట్టుబడిన మద్యంతో ఎక్సైజ్ పోలీసులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122. NT-314452

**PLOT FOR SALE**

★ EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434. NT-314453

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified 4 lines Advt Rs. 200/- Only (B/W)

Additional Line 50/- Only

For Advertisement Enquiry Please Contact...

9182777641
9182777654
9182777794